# తొలి ఏకాదశి సందర్భంగా అష్టోత్తర శత కలశాభిషేకం

### 24న అంకురార్పణ.. 25న 108 కలశాల స్థాపన, శాంతిహోమం, మహాపూర్ణాహుతి

### దేవస్థానం చైర్మన్ పీవీ రమణ, కార్యనిర్వహణాధికారి కె. సుభాష్

**వేంపల్లె,జూలై23.అక్షరటైమ్స్:-** రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు స్థానిక పట్టణంలోని శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 24, 25 తేదీల్లో అష్టోత్తర శత కలశాభిషేకం నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె. సుభాష్ తెలిపారు. దేవస్థానం పాలకమండలి చైర్మన్ పీవీ రమణ అధ్యక్షతన దేవస్థానం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ఈ నెల 24వ తేదీ (శుక్రవారం) సాయంత్రం 6 గంటలకు అంకురార్పణతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, 25వ తేదీ (శనివారం) తొలి ఏకాదశి సందర్భంగా 108 కలశాల స్థాపన, శాంతిహోమం నిర్వహించి మధ్యాహ్నం 12 గంటలలోపు మహాపూర్ణాహుతితో కార్యక్రమాలు ముగుస్తాయని తెలిపారు. ఈ రెండు రోజుల ప్రత్యేక పూజా కార్యక్రమాలు పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి అనుగ్రహానికి



పాత్రులు కావాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ ముఖ్య అర్చకులు హరిప్రవీణ్, దేవస్థానం పాలకమండలి సభ్యులు సునీల్ కుమార్, రామయ్య, జ్యోతి, మారుతీ ప్రసన్న, వరాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో చలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరణ



**బద్వేల్,జులై23.అక్షరటైమ్స్:-** ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం బద్వేల్ సబ్ డివిజన్ నందు ఆగస్టు 10వ తేదీన జరిగే చలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బి. నాయబ్ రసూల్ (రాష్ట్ర ఉపాధ్యక్షులు, స్ట్రగుల్ కమిటీ), ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే.శ్రీనివాసులులు మాట్లాడుతూ తెలంగాణ తరహాలోనే ఆంధ్రప్రదేశ్ లో కూడా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను సంస్థల్లో విలీనం చేసి రెగ్యులర్ చేయాలన్నారు.విద్యుత్ ఉద్యోగుల వేతన సవరణ (పి.ఆర్.సి) ఒప్పంద గడువు గత మార్చి లోనే ముగిసిందని కాబట్టి వెంటనే వేతన సవరణ సంప్రదింపుల కమిటీని నియమించి చర్చలు జరపాలన్నారు.ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న 4 డీఏ లను తక్షణమే విడుదల చేయాలన్నారు.కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.48 వేలు అమలు చేయాలన్నారు. థర్డ్ పార్టీ విధానాన్ని తొలగించి, యాజమాన్యమే నేరుగా కార్మికులకు వేతనాలు చెల్లించాలని,దీనివల్ల సంస్థకు కోట్ల రూపాయలు ఆదా అవ్వడమే కాకుండా కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు.టాటా ఏ ఐ జీ ఇన్సూరెన్స్ కారణంగా విద్యుత్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై యాజమాన్యం వెంటనే జోక్యం చేసుకోవాలి. టాటా ఏఐజి ఇన్సూరెన్స్ పైన యాజమాన్యం చర్యలు తీసుకున్నంత వరకు ఎస్పీడీసీఎల్ పరిధిలో పాత ఇన్సూరెన్స్ ప్రకారము బిల్లులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న జూనియర్ లైన్‌మెన్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి, అనుభవజ్ఞులైన కాంట్రాక్ట్ కార్మికుల తోనే భర్తీ చేయాలన్నారు. మైదుకూరు డివిజన్లో కాశీనాయన కలసపాడు సెక్షన్ల లో నూతన లైన్ ఇన్స్పెక్టర్ పోస్టులు మంజూరు చేయాలని మైదుకూరు డివిజన్ హెడ్ క్వార్టర్ నందు ఎస్.ఎల్.ఐ పోస్టులు, ఫోర్ మెన్ పోస్టు లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 2019 నాటి జేఎల్ఎంలకు ఏఎల్ఎంలుగా పదోన్నతులు కల్పించాలని,ఏపీ జెన్కోలో పనిచేస్తున్న స్కిల్డ్ కాంట్రాక్ట్ కార్మికులను హై స్కిల్డ్ కార్మికులుగా మార్చి, వేతన వ్యత్యాసాలను సవరించాలన్నారు.మైదుకూరు డివిజన్లో ఓఎమ్ కార్మికులకు గత 11 నెలల నుంచి ప్రమోషన్ సౌకర్యం కల్పించలేదని వారికి వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు.పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని విద్యుత్ ఉద్యోగులకు నగదు రహిత వైద్య సదుపాయం తో పాటు రూ. 1 కోటి బీమా సౌకర్యం కల్పించాలన్నారు. యువ గళం పాదయాత్రలో విద్యుత్ కార్మికులకు ఇచ్చిన హామీని మంత్రి నారా లోకేష్ నిలబెట్టుకోవాలన్నారు.ఏపీ జెన్ కో రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి సాధించడంలో రాత్రింబవళ్లు కష్టపడుతున్న కార్మికుల పాత్ర కీలకమైందని, ప్రభుత్వం కేవలం ప్రశంసలు, అభినందన లకే పరిమితం కాకుండా, కార్మికుల నిజమైన డిమాండ్లను పరిష్కరించి నప్పుడే వారికి న్యాయం జరుగుతుందని కాంట్రాక్ట్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షలు ప్రకటించాలన్నారు.ఆగస్టు 10 తేదీన చలో విజయవాడ కార్యక్రమని కి బద్వేల్ సబ్ డివిజన్లోని కాంట్రాక్టు, రెగ్యులర్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు డివిజన్ ట్రెజరర్ ప్రసాద్, డిస్కం ఉపాధ్యక్షులు నాగరాజు, మైదుకూరు డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్ని కృష్ణ, మైదుకూరు డివిజన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పీసీ కొండయ్య, లోకేష్ యాదవ్, ఎద్దు గోపాల్, సుబ్బారావు, ప్రశాంత్, అబ్దుల్ వల్లి, లైన్మెన్ శీను,పెంచలయ్య, మల్లికార్జున, ఆది, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజ్ కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి


### జులై 24న విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి ఎస్ఎఫ్ఐ - డివైఎఫ్ఐ

**బ్రహ్మంగారిమఠం,జూలై23.అక్షరటైమ్స్:-** దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటమాడిన నీట్ పేపర్ లీకేజ్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. జులై 24న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్ చేయాలని బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వద్ద విలేఖల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ... నీట్ పరీక్షల్లో జరిగిన పేపర్ లీకేజీలో దేశ విద్య వ్యవస్థ పై విద్యార్థులలో తీవ్ర ఆందోళనను కలిగించాయని అన్నారు. పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నీట్ పరీక్షల అవకతవకాలకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీ తక్షణమే జోక్యం చేసుకొని స్వతంత్ర, పారదర్శక విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జులై 24న నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్ ను విద్యాసంస్థల యాజమాన్యాలు సంపూర్ణ మద్దతు తెలిపి విజయవంతం చేయాలని



వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సోమిరెడ్డిపల్లి అరవింద్, ఉపాధ్యక్షులు సంగటి దేవకుమార్, నాయకులు సిద్దు లు పాల్గొన్నారు.

# డయాబెటిస్ ఉన్నవారు కోడిగుడ్లను తినవచ్చా..? అసలు కోడిగుడ్లను ఎవరు తినకూడదు..?



కోడిగుడ్లను తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం అందరికీ తెలిసిందే. కోడిగుడ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. వీటితో అనేక రకాల వంటలను కూడా చేస్తుంటారు. కోడిగుడ్లలో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. అందుకనే గుడ్లను సంపూర్ణ పౌష్టికాహారంగా పోషకాహార నిపుణులు చెబుతుంటారు. అయితే కోడిగుడ్లను తినే విషయంలో చాలా మందికి అనేక సందేహాలు ఉంటాయి. కోడిగుడ్లను అసలు ఎవరు తినకూడదు..? షుగర్ ఉన్నవారు గుడ్లను తినవచ్చా..? కోడిగుడ్లను ఎంత మోతాదులో తినాలి..? వీటిని అధికంగా తింటే ఎలాంటి దుష్పరిణామాలు కలుగుతాయి..? అన్న విషయాలపై చాలా మందికి సందేహాలు వస్తుంటాయి. ఇక వీటికి నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**డయాబెటిస్ ఉంటే..?**

డయాబెటిస్ ఉన్నవారు కోడిగుడ్లను తినాలా.. వద్దా.. అని సందేహిస్తుంటారు. అయితే డయాబెటిస్ ఉన్నప్పటికీ కోడిగుడ్లను తినవచ్చు. మానేయాల్సిన పనిలేదు. కానీ మోతాదులోనే తినాలి. కోడిగుడ్డులో ఉండే పచ్చ సొన తీసేసి తినాల్సి ఉంటుంది. లేదంటే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దీంతో ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ పెరుగుతాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు కోడిగుడ్లను తినే విషయంలో జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ (ఏడీఏ) చెబుతున్న ప్రకారం ఆరోగ్యవంతమైన వ్యక్తి రోజుకు 2 గుడ్లను తినవచ్చు. లేదా వారంలో 7 నుంచి 12 గుడ్ల వరకు తినవచ్చు. కానీ డయాబెటిస్ ఉన్నవారు మాత్రం రోజూ ఒక గుడ్డును తిన్నా అందులోని పచ్చ సొనను తీసి తినాల్సి ఉంటుంది.

**ఎవరు తినకూడదు..?**

కోడగుడ్లలో హై క్వాలిటీ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ కూడా సమృద్ధిగాలభిస్తాయి. కనుక కోడిగుడ్లను తింటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. కోడిగుడ్లలో ఉండే ప్రోటీన్లు కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. దీని వల్ల ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉండేలా చేస్తుంది. ఇక గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు కోడిగుడ్లను అసలు తినకూడదు. ఎందుకంటే రక్త నాళాల్లో క్లాట్స్ ఏర్పడే అవకాశం ఉంటుంది. ఇది మళ్లీ హార్ట్ ఎటాక్ కు దారి తీయవచ్చు. కనుక గుండె సమస్యలు ఉన్నవారు గుడ్లను తినకూడదు, లేదా డాక్టర్ సూచన మేరకు తినాల్సి ఉంటుంది.

**పోషకాలు అధికం..**

అలర్జీలు ఉన్నవారికి కొన్ని రకాల ఆహారాలు పడవు. సోయా అలర్జీలు ఉన్నవారికి కోడిగుడ్లు పడవు. కనుక అలాంటి వారు కూడా కోడిగుడ్లను తినకదూడు. అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నవారు కూడా గుడ్లకు దూరంగా ఉండాల్సి ఉంటుంది. లేదంటే గుండెపై భారం పడి స్ట్రోక్స్ వచ్చే ప్రమాదం ఉంటుంది. ఒక మీడియం సైజ్ కోడిగుడ్డును తినడం వల్ల మనకు 72 క్యాలరీల శక్తి లభిస్తుంది. 6 గ్రాముల ప్రోటీన్లు, 5 గ్రాముల కొవ్వులు, 186 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్ లభిస్తాయి. అలాగే విటమిన్ బి12, డి, బి2, సెలీనియం, కోలిన్ వంటి పోషకాలు గుడ్లలో అధికంగా ఉంటాయి. ఆరోగ్యవంతులు అయినా సరే కోడిగుడ్లను మోతాదులోనే తినాలి. అధికంగా తింటే శరీరంలో కొలెస్ట్రాల్ పెరిగిపోతుంది. అలర్జీలు వచ్చే అవకాశాలు ఉంటాయి. జీర్ణశక్తి మందగిస్తుంది. సాల్మొనెల్లా బ్యాక్టీరియా బారిన పడి ఫుడ్ పాయిజనింగ్ అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక కోడిగుడ్లను తినే వారు ఈ జాగ్రత్తలను పాటిస్తూ వాటిని తింటే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# డొల్ల హామీలు, కల్ల మాటలు!

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆ మధ్య ఓ టీవీ ఇంటర్వ్యూలో రేవంత్‌రెడ్డిని అగ్రవర్ణ బీసీగా పరిగణిస్తున్నమని చెప్పిన్రు. మరలా ఒక రోజు 'రేవంత్ గౌడ్' అని సంబోధించిన్రు. రేవంత్ ఆప్యాయత చూరగొనాలంటే తన పేరు చివర 'రెడ్డి' తగిలించుకోవాలేమో అధ్యక్షులవారు! ఎంత సులువుగా వారి కులాంతరీకరణ జరిగిపోయిందో, అంతే తేలికగా కోర్టుల ముందు పరువు పోయింది! 'గౌడ్' పిలుపునకు చిద్విలాసంగా నవ్విన రేవంత్‌రెడ్డి, కోర్టులకు పోయి, ఒంటరిగా దుఃఖిస్తున్నరు కాబోలు, ఆయనే ఆ మధ్య కోర్టులపై వ్యాఖ్యానించినట్టు. పైన పేర్కొన్న నా మాటలు మీకు నవ్వు పుట్టిస్తున్నయి కదూ? కారణం నా హాస్యప్రియత్వం కాదు, రేవంత్ అండ్ టీమ్ పరిహాసాస్పద పాలిటిక్స్, ప్రహసనాసక్త పాలన! మహేష్ సారుకు చెప్పండి ఎవరైనా ఓటుకు నోటు కేసులో ఊచలు లెక్కపెట్టినాక%॰% 2015 జూలై 2న ఇదే 'రేవంత్ గౌడ్' జైలు నుంచి విడుదలై వస్తూ ఎన్టీఆర్ ఘాట్ దగ్గర చేసిన ప్రసంగంలో ఏమన్నరో గుర్తుచేయండి. 'కల్లు గీసుకునేవాళ్లకు, చెప్పులు కుట్టుకునేవాళ్లకు, ఆలుగడ్డలు అమ్మేవాళ్లకు మంత్రి పదవులు ఇచ్చింది టీడీపీ' అని! దేవేందర్‌గౌడ్, కడియం, తలసానిల గురించి వృత్తుల పేరు పెట్టి మరీ నీచంగా మాట్లాడిన్రు ఆయన. ఇప్పుడు ఆ గట్టునే ఉన్న దానం నాగేందర్‌ను పంజాగుట్ట చౌరస్తాలో బీడీలు అమ్ముకునేవాడని వెకిలిగా మాట్లాడిన్రు. ఇపుడు చెప్పండి ఆయన బీసీ ఎట్లయితడు? అహంకారం అణువణువునా ఉన్న రేవంత్‌రెడ్డి బహుజన వర్గాలకు మేలు చేయగలరని ఎట్లా అనుకుంటరు ఎవరైనా? మొన్న హైకోర్టు దగ్గర పెద్దాయన వి.హనుమంతరావు చాలా బాధపడ్డరు, హైకోర్టు మోసం చేసిందన్నరు. ఆయన గ్రహించాల్సింది రేవంత్‌రెడ్డి మోసకారితనాన్ని. బీసీలనే కాదు, సకల జనాన్ని, చివరికి కాంగ్రెస్ అధిష్ఠానాన్ని సైతం మోసం చేస్తున్నరు రేవంత్‌రెడ్డి. మొన్న హైకోర్టు దగ్గర మంత్రులు కూడా నిందారోపణలకు పరిమితం అయిన్రు తప్ప ఒక్కరికీ సీరియస్‌నెస్ లేదు బీసీల పట్ల! 'రాష్ట్రపతి దగ్గర ఏదైనా బిల్లు మూడు నెలలకు మించి పెండింగ్ ఉంటే, ఆమోదం పొందకున్నా చట్టరూపం



దాల్చినట్టే' అని గతంలో సుప్రీంకోర్టు అన్నది కాబట్టి, ఇప్పుడు అది చట్టమే అంటూ పరమ అమాయకత్వం ఒలకబోసిన్రు డిప్యూటీ సీఎం భట్టి. మరి ఇంకేమి సమస్య? కోర్టులను పక్కన పడేయండి. ఇవ్వండి 42 శాతం. ఇవ్వగలరా? ఎందుకీ డొల్ల మాటలు, కల్ల భరోసాలు!

బీసీ నాయకులూ, బీసీ సంఘాలూ, బీసీ మహాజనానికీ ఓ సూచన! కోర్టులను నిందిస్తే ప్రయోజనం లేదు. రాజ్యాంగ స్ఫూర్తి పరిధిలో, హక్కుల పరిరక్షణ కోసం కోర్టులు పనిచేస్తయి. వాటికి భావోద్వేగాలు ఉండవు. బీసీల సమస్య పరిష్కారానికి భావోద్వేగాలు పనిచేయవు. కావాల్సింది కార్యాచరణ. గల్లీలో బందులు సరిపోవు. ఢిల్లీలో లాబీయింగ్ అవసరం.

# రవితేజ రెడ్డి జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం

### రామమునిరెడ్డి, వీరభద్ర ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం




**వేంపల్లె,జూలై23.అక్షరటైమ్స్:-** స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అమ్మ అనాథ వృద్ధాశ్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎ. రవితేజ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని అనాధ వృద్ధులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భోజనాలు వడ్డించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని నిరుపేదలు, అనాథలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, రాహుల్, పవన్ కుమార్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువనేత రవితేజరెడ్డి జన్మదిన వేడుకలు

### భారీ కేక్ కటింగ్, బైక్ ర్యాలీ నిర్వహణ




**వేంపల్లె,జూలై23.అక్షరటైమ్స్:-** తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎ. రవితేజరెడ్డి జన్మదిన వేడుకలను గురువారం టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలి నుంచి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉర్దూ షాదీఖానాలో భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలు, అభిమానులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తమ అభిమాన నాయకుడు ఎ. రవితేజరెడ్డి ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదినాలు జరుపుకుంటూ, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, టౌన్ క్లస్టర్ ఇంచార్జి మహమ్మద్, నాయకులు దేవర్ల చంద్రశేఖర్‌రెడ్డి, తెలంగాణ వలి, డక్కా రమేష్, జబిబుల్లా, మడక శ్రీను, సుధాకర్‌రెడ్డి, గణేష్, సానే రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత చదువులతో భవిష్యత్ కి బాటలు వేయాలి

### ఆర్కేవ్యాలి డైరెక్టర్ జీ.విజయ్ ప్రకాష్

### మూడో విడత అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి





**వేంపల్లె,జూలై23.అక్షరటైమ్స్:-** ఉన్నత చదువుల ద్వారా భవిష్యత్ కి బాటలు వేసుకోవాలని ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ జీ.విజయ్ ప్రకాష్ సూచించారు. గురువారం ఆర్కేవ్యాలి, ఒంగోలు క్యాంపస్ లకు సంబంధించి మూడో విడత అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి అయింది. ఈ సందర్భంగా ఒంగోలు క్యాంపస్ మిగిలిన 246 సీట్లకు 161, ఆర్కేవ్యాలి క్యాంపస్ మిగిలిన 82 సీట్లకు 52 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు. మిగిలిన సీట్లకు గాను నాలుగో విడత కౌన్సిలింగ్ లో పూర్తి చేస్తారని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్కేవ్యాలి పరిపాలన అధికారి డా.రవికుమార్, అకాడమీక్ డీన్లు రమేష్ కైలాస్, రూపస్, స్టూడెంట్ వెల్ఫేర్ వెంకటేష్, అసోసియేట్ డీన్లు రాఘవరెడ్డి, నవీన్, ఉదయశ్రీ, హుస్సేన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. దీప్తి, పిఆర్ఓ డా.తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిసి చైతన్య సమితి సమావేశంను జయప్రదం చేయండి - బిసిలు అందరూ ఏకం కావాలి



**బ్రహ్మంగారిమఠం,జులై23.అక్షరటైమ్స్:-** జాతీయ బిసి చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బిసి రమణ ఆధ్వర్యంలో జరుగుతున్న బిసి చైతన్య సమితి కమిటీ ఏర్పాటుకు జరుగుతున్న సమావేశంలో బ్రహ్మంగారిమఠం మండలంలోని బిసి కులాల నాయకులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని బిసి పెద్దలు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ ఆదివారం బ్రహ్మంగారిమఠంలోని పట్రా నాయుళ్ల కళ్యాణ మండపంలో ఉదయం 9.15 గం.. లకు సమావేశం ప్రారంభమవుతుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో బ్రహ్మంగారిమఠం చైతన్య సమితి కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షులు బీసీ రమణ మరియు జిల్లా నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు. కాబట్టి బ్రహ్మంగారిమఠం మండలంలోని అన్ని బిసి కులాల ప్రజలు రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని వారు కోరారు.

# మేము కూడా టీచర్లమే!



గిరిజన గురుకుల విద్యాసంస్థల్లో పార్ట్‌టైం టీచర్లది కీలకపాత్ర. మాకున్న సబ్జెక్టు పరిజ్ఞానం, అనుభవం, అంకితభావం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నది. ఈ విషయం మీకు నచ్చినా, నచ్చకపోయినా ఒప్పుకోకతప్పదు. అంతేకాదు, ఎన్నో గిరిజన గురుకులాలు పార్ట్‌టైం టీచర్ల వల్లనే నడుస్తున్నాయన్నది వాస్తవం. అయినప్పటికీ, మేం ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడే అవకాశం కూడా లేకపోతే ఎలా? పోనీ, బయటకి వచ్చి సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తే 'ఇలాంటి ఒక వ్యవస్థ ఉందా?' అని నోరెళ్లబెడుతున్నారు. రెండు దశాబ్దాలుగా స్వయంప్రతిపత్తి కలిగిన గురుకులంలో కనీస జీతం కూడా లేకుండా ఒక ఉపాధ్యాయ వ్యవస్థ నడుస్తున్నదంటే నమ్మశక్యం కాదు.